# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 165 పేజీలు - 08 వెల - 02/- గురువారం 08 మే 2025




# ఆపరేషన్ సింధూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**అక్షర వేదం/హైదరాబాద్,మే7:** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు

వివరాలు 2లో



భారత సైనిక పాటవానికి

# సెల్యూట్

**- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్**

**అక్షర వేదం/హైదరాబాద్,మే7:** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ

వివరాలు 2లో

# ఓ వైపు ఆపరేషన్ సింధూర్ మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్



**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే 07:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తాము దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునినిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ






**అక్షర వేదం/న్యూఢిల్లీ, మే 07:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత

వివరాలు 2లో






# కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

# ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

- హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే... మాపై విమర్శలా..?
- దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**అక్షర వేదం/హైదరాబాద్,మే7:** దేశంలో ఏడాది వ్యవధిలోనే 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ లో "నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" నూతన భవనాన్ని ప్రారంభించి.. మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి

వివరాలు 2లో



# పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

- హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
- ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**అక్షర వేదం/హైదరాబాద్,మే7:** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో,

వివరాలు 2లో

# దేశంలో భయానక పరిస్థితులు లేవు

- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**అక్షర వేదం/హైదరాబాద్,మే7:** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త

వివరాలు 2లో

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు–గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

### - ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

**అక్షర వేదం/హైదరాబాద్,మే7:** పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందిం చారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్య లు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదు పాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు– సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

## అంతం కాదిది..ఆరంభం మాత్రమే

### - అసలు సినిమా ముందుంది

### -ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు

**అక్షర వేదం/న్యూఢిల్లీ,మే7:** అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు– భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు– సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు.



## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు– ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు– సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు– భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ–సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు– అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷–ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. –టె–ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు– తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్

- సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం



**అక్షర వేదం/హైదరాబాద్,మే7:** పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్‌ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్‌ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు– ఈ కార్యక్రమం కొనసాగింది.

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

- 26మంది మావోయిస్టుల హతం

**అక్షర వేదం/రాయపూర్,మే7:** తెలంగాణ– ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే–47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కరిక్యులంలో భాగం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించామన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ కాలం వెళ్లదీసి... ఇప్పుడు మాపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, నాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మినారాయణ, పీఎస్ఆర్ కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
- కేంద్ర జల సంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

**అక్షర వేదం/న్యూఢిల్లీ, మే 07:** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు–రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు–రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు– వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ–ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు– పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ–ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.





## బడి బాట కరపత్ర ఆవిష్కరణ...



**కమలాపూర్, మే 07 (అక్షర వేదం) :** ప్రొఫెసర్ జయశంకర్ ఎంపియుపియస్ పంగిడిపల్లి ముందస్తు బడిబాట కార్యక్రమ కరపత్రంను జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల కమలాపుర్(బాయ్స్) నందు కమలాపూర్ మండల్ అభివృద్ధి అధికారి గుండె బాబు, ఎంఇఒ కె.శ్రీధర్, ఐకేపీ ఎపిఎం నారాయణ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ ఎంపియుపియస్ పంగిడిపల్లి ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాస్ సమక్షంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, సిఆర్పీ శుభాష్, ఎంఐసి నాగేంద్ర, ఎంపియుపియస్ పంగిడిపల్లి ఏఏపీసీ చైర్ పర్సన్ డి.రాధ, విఒబి మౌనిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, మే 07:** బోడుప్పల్ కు చెందిన కొత్తపల్లి బాబు - కళ్యాణి దంపతులకు ఆరు నెలల క్రితం బాలుడు జన్మించి చనిపోయాడు. పుట్టుకతో గుండె సరిగ్గా పని చేయక పది రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది మృత్యుఒడిలోకి చేరాడు. ఆసుపత్రి ఖర్చులు రూ.5 లక్షల వరకు అయ్యాయి. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను కోరారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.2.5 లక్షలు మంజూరు చేయించారు. బుధవారం సంబంధిత చెక్కును ఓఎస్డీ వేముల శ్రీనివాస్ బాధితుడికి అందజేశారు.

## దళితుల భూముల్లో గోదాముల నిర్మాణం ఆపండి



**అక్షర వేదం/వనపర్తి :**పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో సర్వే నెంబర్ 331లో నూతనంగా నిర్మించే గిడ్డంగుల గోదాం నిర్మాణాన్ని ఆపాలని మోజర్ల గ్రామ దళితులు బుధవారం తాసిల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ...2023 సం. లో అక్కడే కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మించాలని ప్రయత్నించినప్పటికీ అప్పటి కలెక్టర్ యాశ్విన్ భాషాకి దళితుల భూముల్లో నిర్మించొద్దని వినతి పత్రం ద్వారా వివరించినప్పటికీ వారు విరమించారు. కానీ నేడు తతంగంతో ఈ మధ్యకాలంలో అక్కడ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గిడ్డంగుల గోదాంలను నిర్మించాలని మంగళవారం సర్వే చేస్తుండగా దళిత రైతులు అడ్డుకోవడం జరిగింది.ఈ గోదాం నిర్మాణం చేపట్టవద్దని వినతిపత్రం ద్వారా ఎమ్మార్వోకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు, రైతులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**అక్షర వేదం/మల్దకల్ మే 7:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామ సమీపంలోని నెట్టెంపాడు కాలువ దగ్గర రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు అయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. అమరవాయి గ్రామం నుండి దేవర ఉత్సవాలు ముగించుకొని బింగిదొడ్డి గ్రామానికి చెందిన నర్సింలు మోటార్ సైకిల్ పై బింగిదొడ్డికి వెళుతుండగా ఐజ నుండి గద్వాలకి వెళుతున్న మ్యాక్స్ క్యాబ్ ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి.108 అంబులెన్స్ వాహనంలో గద్వాల ప్రభుత్వ చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం...



**అక్షర వేదం/హైదరాబాద్:** శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం బుధవారం ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విహెచ్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 400 సంవత్సరాల క్రితమే భవిష్యత్తు వర్తమానం గురించి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పారని తెలిపారు. ఇప్పటి కూడా చరిత్ర, సినిమా, పుస్తకాల ద్వారా ఆయన చెప్పిన మాటలు అప్పుడప్పుడు గుర్తు చేస్తుంటారని చెప్పారు. అలాంటి పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ని గుర్తుంచుకొని మహోత్సవాలు జరపడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకోటి ప్రవీణ్, లాల్కోట వెంకటాచార్యులు, అట్లూరు రవీంద్ర చారి, పాండురంగ చారి, మేడోజు శంకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో ఉగ్రవాదం ఎక్కడ ఉన్నా అరికట్టాలి

- **బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, మే 07 (అక్షర వేదం) :** ప్రపంచంలో ఉగ్రవాదం ఎక్కడ ఉన్నా అరికట్టాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత ఆర్మీకి శతకోటి వందనాలు తెలిపారు. పెహల్గంలో అమాయక ప్రజలను ప్రాణాలను బలి తీసుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరాలపై రెట్టింపు దీటుగా సమాధానం ఇచ్చిన భారత ఆర్మీకి డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. దేశంలో ఉగ్రవాదం ఎక్కడ ఉన్నా అరికట్టాలన్నారు. ప్రపంచంలో ఉగ్రవాదం నిర్మూలనతోనే శాంతి నెలకొంటుందని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత వైమానిక దళాలు విజయవంతంగా చేపట్టి ముగించిన ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న దేశ రక్షణ దళాలను అభినందించారు. ఆపరేషన్ సిందూర్ పేరిట గ్రవాదుల క్యాంపు లపై దాడి చేసి 100 మంది ఉగ్రవాదులను హతమార్చడం భారత్ గర్వించదగ్గ విషయం అన్నారు. పాకిస్తాన్ లో ఆశ్రయం పొందుతున్న ఉగ్ర నాయకులను సైతం అంతమొందించటం ద్వారానే ఈ ఉగ్రవాదం అంతమవుతుందని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో అసువులు బాసిన మన అమాయక పౌరుల ఆత్మలకు శాంతి కలగాలని అన్నారు.

## కార్మిక క్షేత్రంలో ఘనంగా కాలజ్ఞానకర్త ఆరాధనోత్సవాలు..

- **శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మహాయాగం, పూర్ణాహుతి ప్రత్యేక పూజలు..**





**అక్షరవేదం/రామగుండం: మే 07:** గోదావరిఖని పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు కాలజ్ఞానకర్త శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332వ ఆరాధన మహోత్సవాలు తృతీయ భజన సప్తాహ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం అభిషేకాలు, సప్త భజన ముగింపు, గోపాలస్వామివారి మహామూల మంత్రము 12,332 ఆజ్జహుతులచే యజ్ఞం నిర్వహించి పూర్ణాహుతి, స్వామివారికి వైశాఖ శుద్ధ దశమి ఆరాధన మహోత్సవం సందర్భంగా మహానివేదన చేశారు. ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి ప్రసూన మనాలి ఠాకూర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వితరణలు చేశారు. దీపాలంకరణ సేవ శోభాయాత్ర ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మామిడిపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కజాంపురం ప్రభాకర్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు గుగ్గిళ్ల రవింద్రాచారి, ఉత్సవ కమిటీ కన్వీనర్ మామిడిపల్లి శ్రీధర్, కోశాధికారి కజాంపురం ప్రభాకర్, కోకన్వనర్లు విద్యాసాగర్, వెల్లంకి విశ్వంభరాచారి, పాంచాల శ్రీనివాస్, కందుకూరి మోహనా చారి, కచ్చాపురం శ్రవణ్, ఎర్రోజు శ్రవణ్, శ్రీనివాస్, అనిల్ గౌడ్, నాంపల్లి సతీష్, రంగు రాజ్ కుమార్, మామిడిపల్లి సతీష్, సదానందం, మనుమయ సంఘం పెద్దలు పాల్గోన్నారు

## మాతృ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

- **'ఏ మామొరబుల్ సెలెబ్రేషన్' పేరుతో నిర్వహించిన కేర్ హాస్పిటల్స్**



**హైదరాబాద్, మే 07 (అక్షర వేదం) :** మే 11 మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ 'ఏ మామొరబుల్ సెలెబ్రేషన్' పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ వేడుకలో తల్లుల గొప్పతనాన్ని సెలబ్రేట్ చేశారు. మాతృమూర్తులు, పిల్లలు, కేర్ గివర్లు, సిబ్బంది అందరూ కలిసి ఆనందంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలికో లిమిటెడ్ వైస్-చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వనిత దాట్ల హాజరై, మాతృమూర్తుల శ్రమ, మమకారం, శక్తి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్, హైటెక్ సిటీ సీఓఓ నిలేష్ గుప్తా, సీనియర్ ఓబ్స్టెట్రిషియన్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఎస్.వి.లక్ష్మి, సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శైలజ కంభంపాటి తల్లుల ఆరోగ్యం, కుటుంబాలలో వారి పాత్ర గురించి ముఖ్యంగా తెలియజేశారు. పిల్లల కోసం ఆటలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ 'మదర్స్ హెల్త్' అనే ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజ్ ను విడుదల చేసింది.

## దైవభక్తి...దేశ భక్తి

- **వాసవీ మాత జయంతి ర్యాలీలో సైనికులకు సంఘీ భావం**






**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,మే 07:** వారిలో దైవభక్తితో పాటు దేశభక్తి కనిపించింది. వాసవీమాతాకీ జై నినాదంతో పాటు భారత్ మాతాకీ జై అనే నినాదం ప్రతిధ్వనించింది. వీర సైనికా వందనం ..నీ వెనకే మేమందరం అని నినదిస్తూ వారు భారత సైనికులకు సంఘీ భావం ప్రకటించారు. మేడిపల్లి మండలం పర్వతాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం వాసవీమాత జయంతి సందర్భంగా పీర్జాదీగూడ ప్రధాన రహదారులపైర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ పాకిస్థాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై దాడుల నేపథ్యంలో వారు తమ దేశభక్తిని చాటడం , సైనికులకు మద్దతు పలకఢమడం పలువురిని ఆకట్టుకుంది. ఆలోచింపజేసింది. శోభాయాత్రకు ముందు సాయిప్రియ కాలనీలోని సంఘ కార్యాలయంలో కన్యకాపరమేశ్వరి మాత జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు , కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినీల ఉచిత దంత పరీక్షా శిబిరం నిర్వహించారు. వారిని సంఘం ప్రతినిధులు సన్మానించారు.ఇటీవల వెలువడిన ఇంటర్ పరీక్షలలో 993 మార్కులతో రాష్ట్ర ర్యాంకు సాధించిన పుట్టా భువనేశ్వరిని సంఘం ప్రతినిధులు సత్కరించి అభినందనలు తెలిపారు. దేశ పౌరులందరూ సైన్యానికి అండగా ఉన్నారనే సందేశాన్ని చాటేందుకే ర్యాలీ ద్వారా ప్రయత్నించామని సంఘ ప్రతినిధులు తెలిపారు.

## మే 20 సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయండి..!

- **కార్మిక వర్గానికి సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు**

**అక్షరవేదం/గోదావరిఖని: మే07:** మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతంకై ప్రచారంలో భాగంగా మంగళవారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిడికె11ఏ గని లో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఐక్యవేదిక నాయకులు హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ మీటింగ్ లో ఐఎఫ్టీయు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ , హెచ్ ఎం ఎస్ రాష్ట్ర నాయకులు తిప్పారపు సారయ్య, టీఎస్ యుఎస్ రాష్ట్ర కార్యదర్శి సమ్ము రాజయ్య , ఏఐఎఫ్ టీయు రాష్ట్ర అధ్యక్షులు జి రాములు, టిఎన్ టియుసి రాష్ట్ర నాయకులు ఏడుకొండలు మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టు బానిసలను చేసే నాలుగు లేబర్ కోడలు మాకొద్దంటూ కార్మిక చట్టాల జోలికి వస్తే ఐక్య పోరాటాలతో కార్పొరేట్ విధానాలను పాతాళానికి తొక్కి పెడతామని కార్మిక వర్గం ఐక్యతతో చేసే ఐక్య పోరాటాలలో కార్మికులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక హక్కులను రక్షించుకోవడం కోసం మే 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ గేట్ మీటింగ్ లో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిఎల్ బికేఎస్ (ఐఎఫ్ టీయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్, ఏ ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి రాయమల్లు, కిరణ్ కుమార్, చింతల శేఖర్, కుమారస్వామి, దామోదర్ రెడ్డి, ఎస్ రవీందర్, బీరయ్య, ఫయాజ్, బేగ్ తదితరులు పాల్గోన్నారు.



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు.. హాజరైన ఎమ్మెల్యే



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారి జయంతి సందర్భంగా దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఉత్సవ విగ్రహం ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగినది.వాసవి మాత అమ్మవారికి ఉత్సవ విగ్రహం ఊరేగింపు ని వాహనాన్ని ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది .వాసవి మాత దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఆలూరు రామయ్య శెట్టి ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆర్యవైశ్య సోదరులకు సోదరీమణులకు వాసవి మాత జయంతి శుభాకాంక్షల.వాసవి మాత జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్య సోదరులు సోదరీమణులు అమ్మవారి జయంతి వేడుకలను ప్రతి ఇంట్లో పండగ గా జరుపుకోవడం జరుగుతుంది.అమ్మవారి ఆశీస్సులతో ఆర్యవైశ్య సోదరులు గద్వాల నియోజకవర్గ ప్రజలు దినదిన అభివృద్ధి చెందాలి వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలతో అభివృద్ధి చెందాలి ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఆలూరు రామయ్య శెట్టి, జిల్లా మహాసభ అధ్యక్షుడు, బాలస్వామి, అధ్యక్షులు సురేష్ శెట్టి, మాజీ సర్పంచ్, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు మహిళలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మే 20న సింగరేణిలో సమ్మె: టీబీజీకేఎస్

- లేబర్ కోడ్‌ల రద్దు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు సమ్మెలో పాల్గొనాలి: మిరియాల రాజిరెడ్డి



**అక్షరవేదం, గోదావరిఖని: మే 07:** ఈనెల 20న జరుగు దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ.. కార్మిక వర్గాన్ని అనేక విషయాలలో కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ, స్వదేశీ పేరుతో బడా కాంట్రాక్టర్లు, విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతుందని 29 కార్మిక చట్టాలను గురించి నాలుగు కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా చేసి యాజమాన్యం తీసుకునే నిర్ణయాలకు హక్కులు కల్పించిందని యూనియన్ల హక్కులు కాలరస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాక భారతదేశంలో పెన్షన్ విధానం లేదని సింగరేణిలో కూడా కార్మికులు దాచుకున్న డబ్బులతోనే పెన్షన్ విధానం నడుస్తుందని కేంద్రం తీసుకువచ్చే కమర్షియల్ మైనింగ్ విధానానికి వ్యతిరేకంగా బొగ్గు బ్లాక్ ల కు వ్యతిరేకంగా సింగరేణి రక్షించుకునేందుకు నూతన బొగ్గు బ్లాకు సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ జరిగే సమ్మెను సింగరేణి కార్మిక వర్గం విజయవంతం చేయాలని కోరారు. అలాగే సింగరేణి కి ప్రభుత్వం బకాయి పడ్డ 40 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని సింగరేణిలో డిపెండెంట్ లకు 35 ఏళ్ల నుండి 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని కానీ పదవ తరగతి పాస్ అయిన ప్రతి వారసుడిని విజిలెన్స్ ఎంక్వయిరీ తప్పనిసరి చేస్తూ జీవో జారీ చేశారని దీన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు అలాగే1జనవరి 2017 నుండి 20 లక్షల గ్రాడ్యుటీ అమలు చేస్తున్నారని, అలా కాకుండా 1జులై 2016 నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెర్క్ టాక్స్ నుండి ఇన్కమ్ రియంబర్స్మెంట్ ఇవ్వాలన్నారు కాంట్రాక్ట్ కార్మికులకు 26 వేల కనీస జీతం అమలు చేయాలని కోల్ ఇండియాలో మాదిరిగా కార్మికుల సిక్ లివ్వులు మిగిలిన వాటిని అమ్ముకునేందుకు సింగరేణిలో అమలు చేయాలన్నారు. తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి చెంపపెట్టుల సింగరేణి కార్మికులు పాల్గొనాలని రాజిరెడ్డి పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు నూనె కొమురయ్య, మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, పోలాడి శ్రీనివాసరావు, చల్ల శ్రీనివాసరెడ్డి, సురేందర్, బొగ్గుల సాయి, రాజ్ కుమార్, జనగామ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూములను కాజేసేందుకే ధరణి తెచ్చిన బీఆర్ఎస్..

- రైతులకు న్యాయం చేసేందుకే భూభారతి: పెద్దపల్లి ఎంఎల్ఏ

**అక్షర వేదం/సుల్తానాబాద్:** సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున భూ భారతి పై నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో పలు శాఖల అధికారులతో కలిసి పాల్గొన్న పెద్దపల్లి ఎంఎల్ఏ చింతకుంట విజయరమణ రావు తదుపరి భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ గారు రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అనంతరం పెద్దపల్లి నియోజకవర్గంలోని గీత కార్మికులకు కాటమయ్య కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...మోసపోయిన రైతులను ఆదుకునేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందన్నారు. భూమి రికార్డులు, రిజిస్ట్రేషన్లు పూర్తి పారదర్శకంగా ఈ చట్టం ద్వారా చేసుకోవచ్చన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ పరిష్కార మార్గాలు ఉంటాయని తెలిపారు. రిటైర్డ్ ఉన్నతాధికారులు, అనుభవజ్ఞులతో చర్చలు జరిపి భూభారతి ని తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, స్థానిక తహసిల్దార్, ఎక్సైజ్ అధికారులు, ప్రకాష్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష్ణ, దామోదర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో గ్రామ దేవతలను దర్శించుకున్న గద్వాల ఎమ్మెల్యే



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల ప్రతినిధి:** గద్వాల నియోజకవర్గం గట్టు, దరూరు, మల్దకల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని గ్రామ దేవతలను బుధవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దర్శించుకొని ఘనంగా పూజలు నిర్వహించారు.గట్టు మండలంలోని ఇందుహిసి గ్రామంలోని గ్రామదేవత ఇంజమ్మ అవ్వ దేవర సందర్భంగా అమ్మవారిని దేవాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందారు.అలాగే ధరూర్ మండలం పరిధిలోని ర్యాలంపాడు, కోతుల గిద్ద గ్రామంలోని గ్రామదేవత పెద్దమ్మ, ఈదమ్మ, లక్ష్మమ్మ దేవర సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగినది.అదే విధంగా మల్దకల్ మండలం పరిధిలోని అమరవాయి గ్రామంలో సవారమ్మవ్వ , కర్రెమ్మవ్వ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యేకు గ్రామ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.అనంతర అమరవాయి గ్రామంలో నాయకుడు తిమ్మారెడ్డి ఇంట్లో దేవర సందర్భంగా ఎమ్మెల్యే నాయకులతో కలిసి తేనేటి విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామంలోని గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామానికి ఇలాంటి చెడుగాలి సుఖకుండా గ్రామం పై ఎలాంటి నరదృష్టి రాకుండా గ్రామదేవతలు కాపాడడం జరుగుతుంది.గ్రామంలో ప్రతి ఇంట్లో దేవర సందర్భంగా పండగ వాతావరణం నెలకొంది.గ్రామదేవతలు ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్,మాజీ ఎంపీపీలు విజయ్, రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నార.

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు..

- పార్టీని బలోపేతం చేస్తాం..
- గ్రామ స్థాయి నుండి బ్లాక్ స్థాయి వరకు కమిటీలు: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**అక్షర వేదం/పెద్దపల్లి : ఏప్రిల్ 07:** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు. జాతీయ, రాష్ట్ర పార్టీ నియమావళి మేరకు గ్రామ, మండల, పట్టణ, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకంపై పరిశీలకులు వివరించారు.జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని డీసీసీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని, తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్ట్రానికి మంత్రి శ్రీధర్ బాబు సారథ్యంలో ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షతన తహసిల్దార్‌కు శాలువాతో సత్కారం

**అక్షర వేదం/మంథని:మే7:** మంథని మండలానికి బదిలీపై తహసిల్దారుగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం వారిని శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి,మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న లు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**అక్షర వేదం/పెద్దపల్లి: మే 7:**జిల్లా బ్రాహ్మణపల్లిలో ఉచిత వైద్య శిబిరం కంటి పరీక్షలునిర్వహించడం జరిగింది.కరీంనగర్ సన్రైజ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారిచే, ఈ శిబిరంలో 200 మందికి గాను వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. గుండె సంబంధిత ఇ సి జి, బీపీ డాక్టర్ సూచనల మేరకు మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది, పటేల్ ఐ కేర్ మంథని వ్యవస్థాపకులు బుద్ధార్థి సతీష్ కుమార్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. కంటి సమస్యల తో బాధపడుతున్న వారిని ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు. లింగంపేట కృష్ణ చారి స్వచ్ఛందంగా వాలంటరీ గా పాల్గొన్నారు , ఇందులో ఆసుపత్రి నర్సింగ్ స్టాఫ్ రంజిత, షహీనా, పూజ ,వైద్య పరీక్షలు చేశారు అవసరమైన వారికి షుగర్ బీపీ పరీక్షలు చేశారు డాక్టర్ ఆరెంధ రమణి, పేషంట్లకు రోగనిర్ధారణ చేశారు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో ఈ వైద్య శిబిర%శీ% నిర్వహించినట్టు ఇలాంటి శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు సన్రైజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఇన్సూరెన్స్ మరియు అన్ని డిపార్ట్మెంట్లు వైద్య సదుపాయాలు ఈ శిబిరంలో క్యాంపు మేనేజర్ రాజేందర్ క్యాంపు కోఆర్డినేటర్ క్యాతం సతీష్ మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి మరియు కార్యదర్శి గ్రామ గ్రూప్ అధ్యక్షురాలు మమత గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 16న ఇందిరా పార్క్‌లో మారుపేర్ల బాధితుల ధర్నా..!



- మారుపేర్ల బాధితులపై గొడ్డలి పెట్టి.. సిఎండి మొక్కలు నాటుతున్నారు..

**అక్షరవేదం/గోదావరిఖని: మే 07:** సింగరేణి లో గత కొన్ని రోజులుగా అధికారులు యూనియన్ నాయకుల అలసత్వంతో రిటైర్డ్ కార్మికులు డిపెండెంట్ లు మారు పేర్లు, విజిలెన్స్ బాధితుల అరణ్య రోదనతో నలిగిపోతున్నారు. ఈ మేరకు బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. సింగరేణిలో గత మూడు నాలుగు దశాబ్దాలుగా మా తండ్రులు జీవితాలను పణంగా పెట్టి రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగులు పంచారని అనారోగ్యాలతో ఉద్యోగ విరమణ అనంతరం తమ వారసులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డ వారికి అడియాసే అయ్యింది. సింగరేణి తల్లి ఉద్యోగాలు ఇస్తానని పిలిస్తే పల్లెలు వదిలి కాలేరుకు వచ్చామని తెలిసి తెలియని అమాయకులను అధికారులు వారికి తోచిన పేర్లు రాసుకున్నారని మూడు దశాబ్దాలు మా రక్తాన్ని పీల్చి సంస్థ అభివృద్ధి చెందింది కానీ అనారోగ్యాలతో దిగిపోయాక తమ వారసులను ఉద్యోగానికి తీసుకునేందుకు మారు పేర్లు విజిలెన్స్ పేర్లతో యాజమాన్యం అధికారులు యూనియన్ నాయకులు అవకాశవాదంగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ నాయకుడి దగ్గరికి వెళ్లిన మా సమస్య పరిష్కరించండి అని ప్రతి రాజకీయ నాయకుడు జాతీయ కార్మిక సంఘాలు ప్రతి ఒక్కరిని వేడుకున్నామని అయినా వారి స్వార్థ రాజకీయాలకు మమ్మల్ని పావులుగా మార్చేందుకు కుట్రలు పన్నుతున్నారని ఎండిన గోదారమ్మ సాక్షిగా చెబుతున్నాం.. బక్క చిక్కిన మా పోరాటానికి ముగింపు పలికేందుకు యూనియన్ నాయకులు ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని మద్దతు తెలిపి మా సమస్య పరిష్కారం చేయాలని వేడుకుంటున్నాం. లేనియెడల ఇప్పటికే పలువురు అమరులయ్యారని మా ప్రాణాలు బలి ఇవ్వడానికి కూడా వెనుకాడమని ఆవేదన తో వేడుకున్నారు. అయ్యా.. సి అండ్ ఎండి గారు మీరు మొక్కలు నాటుతున్నారు.. కానీ మారుపేర్ల బాధితులపై గొడ్డలి పెట్టు ఎందుకు అని ప్రశ్నిస్తున్నాం.. మా పోరాటంలో భాగంగా ఈనెల 16న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నామని, సింగరేణిలోని 11 డివిజన్లో నుండి మారుపేరుల బాధితులు రిటైర్డ్ కార్మికులు పాల్గొనాలని మా ధర్నాకు సానుకూలంగా యూనియన్ నాయకులు సంఘీభావం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు లక్క శ్రావణ్, తిరుమల శ్రీనివాస్, వంగ సంతోష్, హరీష్, ఈర్ల రాజయ్య, బాబు, రంజిత్, ఓం ప్రకాష్, రామిండ్ల సంతోష్, సుధాకర్, కొమురమ్మ, జిల్లాల శ్రావణ్, మోత్కూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహొూత్సవము

**అక్షర వేదం/మంథని: మే 7:** వెంకటేశ్వర యూత్ కన్నాల యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం రోజు సాయంత్రం 7:30 గంటల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొూత్సవం ఉంటుంది.కావున కన్నాల గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొూత్సవ కార్యాక్రమానికి భక్తులు, ప్రజా ప్రతినిధులు,కన్నాల గ్రామ ప్రజలు స్వామి వారి కళ్యాణానికి విచ్చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

## కల్లెపు వీరారెడ్డి,జ్యోతి వివాహ వార్షికోత్సవం సన్మానం

**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా మే 7:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వివాహ వార్షికోత్సవ జరుపుకుంటున్న ఆత్మీయ మిత్రుడు, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు కల్లెపు వీరారెడ్డి, జ్యోతిల వివాహ వార్షికోత్సవ 5 ఏ ఎమ్ ఆధ్వర్యంలో రవి మెడికల్ అధ్యక్షతన పూలమాల , శాలువాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయడం జరిగింది.ఆత్మ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, మాచర్ల రమేష్, పాల బిందెల మల్లయ్య ఉషోదయ వాకర్స్ అధ్యక్షులు, కామ సంజీవరావు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు, తిరుమల గార్డెన్ అధినేత, ఉదయ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల శంభయ్య , పరంధామయ్య , తులసి గిఫ్ట్ అధినేత,రాజేందర్ ఎల్ఐసి ఏజెంట్,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగిని సన్మానించిన సిబ్బంది



**అక్షర వేదం/రామన్నపేట మే7:**రామన్నపేట తేదీ 7 /5 /2025 రోజున రామన్నపేట పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంక్ లో చైతన్య ఆఫీసర్ నుండి బ్యాంకు మేనేజర్ ప్రమోషన్ సందర్భంగా వీడ్కోలు కార్యక్రమమం బ్యాంక్ మేనేజర్ లాలూ నాయక్ నిర్వహించారు కస్టమర్లకు కెనరా బ్యాంక్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా రామన్నపేట కెనరా బ్యాంకు మంచి పేరు రావాలని కోరారు చైతన్య కి శాలువాతో సత్కరించి స్వీట్లు పంచారు వారికి తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కర్ణ కంటి వెంకటాచారి లు అభినందనలు తెలియజేశారు ఆఫీసర్ సందీప్ బ్యాంకు సిబ్బంది,నిరంజన్ రెడ్డి శ్రీధర్, పాపయ్య, మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**అక్షర వేదం/రామన్నపేట మే 7:**రామన్నపేట మండలం సర్నేనిగూడెం గ్రామంలో నూతనంగా ప్రతిష్టాపన చేసిన బొడ్రాయి, పెద్దమ్మ తల్లి, శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహొూత్సవ కార్యక్రమానికి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## శ్రీలక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రమోత్సవాలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని ఆహ్వానించిన గ్రామ పెద్దలు.

## ఆర్మీకి మద్దతుగా రాజపేటలో బిజెపి ర్యాలీ

**అక్షర వేదం/యాదాద్రి భువనగిరి జిల్లా మే8:**యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో బుధవారం రోజున ఆపరేషన్ సింధూర ఇండియన్ ఆర్మీకి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ర్యాలీ తీయడం జరిగింది.మండల బిజెపి మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఊడ్చుకుపోయిన ఉగ్రమూకలు....

- తొమ్మిది ఉగ్రవాద స్థావరాల్లో 90మంది నాశనం
- అధికారికంగా ప్రకటించిన త్రివిధ దళాల ప్రకటన
- దేశ వ్యాప్తంగా సర్వత్రా పెల్లుబి కుతోన్న హర్షాతిరేకాలు
- అత్యవసర ప్రధాని మోదీ విదేశీ పర్యటన




**అక్షర వేదం/హైదరాబాద్/జమ్మూ కశ్మీర్:** ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించి న పహల్గామ్ దాడి జరిగిన సరిగ్గా 15 రోజుల తర్వాత భారతదేశం ప్ర తీకారం తీర్చుకుని విజయ దుందుభి మోగించింది. బుధవారం తెల్ల వారు జామున 1:44 గంటల ప్రాం తంలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్‌లో పేరుతో పాకిస్తాన్, ఆక్ర మిత జమ్మూ కాశ్మీర్‌లోని 9 ఉగ్రవా ద స్థావరాలను ధ్వంసం చేసింది. బ హావల్‌పూర్‌లోని మసూద్ అజార్ రహస్య స్థావరం సహా తొమ్మిది ఉగ్ర వాద స్థావరాలపై భారతదేశం బాం బు దాడి చేసింది. ఈ క్షిపణి దాడి లో ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ ఐ) మద్దతు ఉన్న లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్, హి జ్బుల్ ముజాహిదీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థల స్థావరా లన్నీ ధ్వంసమయ్యాయని సమా చారం. ఈ ఉగ్రవాద సంస్థలకు చెందిన అనేక శిక్షణా శిబిరాలు (మ ర్కజ్) లాంచ్ ప్యాడ్‌లు ప్రస్తుతం పాక్ సైనిక స్థావరాలకు సమీపంలో నడుస్తున్నాయి. భారతదేశంకు వ్య తిరేకంగా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను న డుపుతున్న 9 స్థావరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని వర్గాలు నిర్ధా రించాయి. ఈ 9 ఉగ్రవాద స్థావరా ల గురించి సవివరంగా తెలుసుకు నే ప్రయత్నం చేద్దాం. 1.మర్కజ్ సుభాన్ అల్లా, బహవల్పూర్%ూ% ఈ ఉగ్రవాద స్థావరం 20 15 నుండి చురుకుగా ఉంది. ఇది జైష్-ఎ-మహ్మద్ ప్రధాన కార్యాల యం అని కూడా చెబుతారు. ఈ రహస్య స్థావరం 2019 పుల్వామా దాడితో సహా జెఎం ఉగ్రవాద ప్రణా ళికలతో ముడిపడి ఉంది. జెఎం చీ ఫ్ మౌలానా మసూద్ అజార్, ము ఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమ్మర్, మసూద్ అజార్ కుటుంబ సభ్యులు మర్కజ్‌లో నివసించారు. ఇక్కడి నుండే మసూద్ అజార్ భా రత్‌పై వ్యతిరేకంగా ప్రచారాలు చే స్తూ యువత ఇస్లామిక్ జిహాద్‌లో చేరాలని విజ్ఞప్తి చేస్తూ అనేక ప్రసం గాలు చేసేవాడు. మర్కజ్ సుభాన్ అల్లాహ్ వద్ద తన కార్యకర్తలకు జె ఇఎం క్రమం తప్పకుండా ఆయుధా లు, శారీరక, మతపరమైన శిక్షణ ను అందించింది. 2. మర్కజ్ తైబా, మురిడ్కే%ూ% 2000లో స్థాపించబడిన మర్కజ్ తైబా, పాకిస్తాన్‌లోని పంజాబ్‌లోని నంగల్ సహదాన్ మురిడ్కేలో ఉ న్న 'అల్మా మేటర్', ఎల్ఇటి అతి పెద్ద శిక్షణా కేంద్రం. దీనిలో ఆయు ధాలు, శారీరక శిక్షణా సౌకర్యాలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం 1000 మంది విద్యార్థులు ఈ మర్కజ్‌లో చేరుతారని తెలుస్తోంది. ప్రతి సంవ త్సరం లష్కర్ కోసం ఉగ్రవాద సం స్థలను సిద్ధం చేస్తుంది. మర్కజ్ తై బా కాంప్లెక్స్ లోపల మసీదు, అతి థి గృహం నిర్మాణానికి ఒసామా బి న్ లాడెన్ రూ. 10 మిలియన్లు ఆర్థి క సహాయం చేశాడు. 3.సర్జల్/తెహ్రా కలాన్ పాకిస్తా న్‌లోని పంజాబ్‌లో నరోవాల్ జి ల్లాలోని షకర్‌గఢ్ తహసీల్‌లో ఉన్న ఈ స్థావరం, జమ్మూ కాశ్మీర్‌లోకి ఉ గ్రవాదుల చొరబాటుకు జైష్-ఎ-మొహమ్మద్ (జెఎం) ప్రధాన ప్రయోగ కేంద్రం. జెఎం ఉగ్రవాదులు మహ్మ ద్ అద్నాన్ అలీ అలియాస్ డాక్టర్, కాషిఫ్ జాన్ ఆ ప్రదేశాన్ని క్రమం త ప్పకుండా సందర్శించేవారు. 4.మహ్మూనా జోయా సెంటర్, సియాల్‌కోట్: హిజ్బుల్ ముజా హిదీన్ (%ఎవీ%) మహ్మూనా జోయా ఉగ్రవాద స్థావరం భుట్టా కోట్లి ప్రభు త్వ కేంద్రంలో ఉంది. దీనిని హిజ్బు ల్ ముజాహిదీన్ క్యాడర్లను జ మ్మూ ప్రాంతంలోకి చొరబడటాని కి ఉపయోగిస్తారు. 5.మర్కజ్ అహ్లే హదీత్ బ ర్నాలా: బర్నాలా నగర శివార్లలో కోటే జమీల్ రోడ్డులో ఉన్న భీంబర్, జమ్మూ కాశ్మీర్‌లోని ఎల్ఇటి ప్రధా న శిక్షణా కేంద్రం. పూంచ్-రాజౌరి -రియాసి సెక్టార్‌కు ఎల్ఇటి ఉగ్రవా దులను ఆయుధాలను పంపడానికి ఉపయోగించేవారు. 6.మర్కజ్ అబ్బాస్, కోట్లి%ూ% ఇది పాకిస్తాన్‌లోని కోట్లిలో ఉన్న జెఇఎమ్ ముఖ్యమైన ఉగ్రవాద స్థావరం. జేఈఎం టాప్ కమాండర్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్ సన్ని హితుడు హఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీ జ్రార్ ఈ మ ర్కజ్‌కి నాయకత్వం వహిస్తున్నా రు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులకు ప్రణాళికలు వేయడం లో, అమలు చేయడంలో ఖారీ జ ర్రార్ ప్రత్యక్షంగా పాల్గొన్నాడు. 7.మస్కర్ రహీల్ షాహిద్, కోట్లి ఇది హిజ్బుల్ ముజాహిదీన్ పురాతన శిక్షణా కేంద్రం. ఇది దాదా పు 150-200 మంది హిజ్బుల్ ము జాహిదీన్ ఉగ్రవాదులకు శిక్షణ ఇ స్తుంది. 8. షావై నల్లా క్యాంప్, ముజఫ రాబాద్: ఆక్రమిత కాశ్మీర్‌లోని చె లబుండి వంతెన సమీపంలో ఉన్న ఈ ఉగ్రవాద స్థావరం లష్కర్ అ త్యంత ముఖ్యమైన శిబిరాలలో ఒ కటి. అజ్మల్ కసబ్ సహా 26/11 ముంబైలో దాడి చేసిన ఉగ్రవాదు లు ఈ శిబిరంలోనే ఉగ్రవాద శిక్షణ పొందారు. ఈ శిబిరం ఎల్ఇటి కా ర్యకర్తల నియామకం, నమోదు, శి క్షణ కోసం ఉపయోగిస్తారు. ఇది 2 000ల సంవత్సరం నుండి నడు స్తోంది. 9. మర్కజ్ సయ్యద్నాబి లా ల్: ముజఫరాబాద్‌లోని ఎర్ర కోట ఎదురుగా ఉన్న ఇది ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్ ప్రధాన కేంద్రం. ఈ స్థావరాన్ని ఉగ్రవాదులు జమ్మూ కా శ్మీర్‌లోకి ప్రవేశించే ముందు వారికి రవాణా శిబిరంగా ఉపయోగిస్తారు.భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిం ధూర్‌ను భారత సైన్యం, నావికాద ళం, వైమానిక దళం నిర్వహించా యి. అదే సమయంలో ప్రధా నమం త్రి నరేంద్ర మోడీ రాత్రంతా ఆపరేష న్ సింధూర్‌ను నిరంతరం పర్యవే క్షించారు. ఈ దాడిలో 9 ఉగ్రవాద స్థావరాలు పూర్తిగా నాశనం అ య్యాయని సమాచారం.ప్రధాని మోదీ విదేశీ పర్యటన రద్దు%ూ%. 'ఆపరేషన్ సింధూర్' నేప థ్యంలో ప్రధాని మోదీ కీలక నిర్ణ యం తీసుకున్నట్లు తెలుస్తోంది. మూడు దేశాల పర్యటనను రద్దు చేసుకున్నట్లు సమాచారం. క్రొయే షియా, నార్వే, నెదర్లాండ్స్ దేశాల పర్యటనను ఆయన రద్దు చేసుకు న్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# కాళేశ్వరం సరస్వతి పుష్కరాల ఏర్పాట్లు వేగం పెంచాలని సూచన



**అక్షర వేదం/కాళేశ్వరం : మే 7 :** ఊహించింది చూసింది ఒకలా ఉందని, పనులు సకాలంలో పూర్తి చేయకపోతే కఠిన చర్యలు ఫేజ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆశించిన స్థాయిలో పుష్కర పనులు జరగడం లేదు 24X7 మూడు షిఫ్టులలో పుష్కర పనులు జరగాలని దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు తెలిపారు. ఈ సందర్భంగా విఐపి ఘాట్‌లు, గోదావరి ఘాట్‌లు, టెంట్ సిటీ, గోదావరి హారతి ప్రాంతం, పుష్కర స్నానాల ప్రాంతం, 100 గదుల సత్రం, హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ టుమారో అన్న పదం వాడొద్దని సూచించారు. ప్రతి రోజు చాలా ముక్యమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నదని ప్రాధాన్యతను గమనించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో జరిగిన గోదావరి, కృష్ణా పుష్కరాలను దృష్టిలో. పెట్టుకుని భక్తులకు ఎలాంటి సమస్య రావొద్దని, ప్రతి రోజు విఐపి, పీఠాధిపతులు వస్తారని తెలిపారు. మొట్టమొదటి సారిగా జాయ్ రైడ్, టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ను అభినందించారు. సివిల్ పనులు చాలా పెండింగ్ ఉన్నాయని, లోపాలు రావొద్దని తెలిపారు. రానున్న వారం రోజులు చాలా ముఖ్యమని చాలా కష్టపడి 24%ఇ%7 పనులు జరగాలని ఆదేశించారు. నిద్రావస్థలో ఉందని అసంతృప్తి వ్యక్తం చేసి చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుల భూమిని లీజుకు తీసుకుని విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి నిర్మిస్తున్నందుకు పుష్కరాల ప్రాధాన్యత రెండు రోజుల్లో మంత్రి వస్తున్నారని, షేప్ మారాలని ఆదేశించారు. పారిశుధ్యం అద్వాన్నంగా ఉందని జడ్పి సీఈఓ పర్యవేక్షణ చేయాలని, పారిశుధ్య పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు వ్యహరిస్తున్నారని సమన్వయంతో ఉండాలని సూచించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను విజయవంతం చేశామని అదే స్ఫూర్తితో సరస్వతి. పుష్కరాలను దిగ్విజయంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రోడ్లు మరమ్మతులు చేయాలని, హెలిప్యాడ్ కో ఆర్డినేట్స్ పక్కాగా ఇవాలని సూచించారు. షవర్ పనులు పెండింగ్ ఉన్నాయని, అలాగే గోదావరిలోకి భక్తులు వెళ్లకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. మరుగుదొడ్లు చాలా బ్యాడ్ కండిషన్ లో ఉన్నాయని వేగం పెంచాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు నుండి ప్రజా ప్రతినిధులు, న్యాయ వాదులు, భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అన్నారు. 12 రోజులు పాటు సందడిగా పండుగ వాతావరణంలో పుష్కరాలు జరగాలని ఆదేశించారు. విఐపి ఘాట్ రోడ్డు. బారికేడింగ్ చేయాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీములు ఏర్పాటు చేయాలని, పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. అన్ని రోడ్లు మరమ్మతులు చేసి గుంతలు లేకుండా పూడ్చాలని పేర్కొన్నారు. ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, దేవాదాయ ఇంజినీరింగ్ శాఖల అధికారుల విధులు చాలా ముఖ్యమైనవని తెలిపారు. పుష్కరాలు పూర్తి అయ్యే వరకు అధికారులకు, సిబ్బందికి ఎలాంటి సెలవులకు అనుమతి లేదని, జిల్లా కలెక్టర్ అనుమతి మలేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళొద్దని, అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ప్రతి రోజు 5 వేల మందికి ఉచిత అన్నదానం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ 15వ ముఖ్యమంత్రి వస్తున్నారని, సరస్వతి మాతా విగ్రహం ప్రారంభోత్సవం, పుష్కర స్నానం, దర్శనం, హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పారిశుధ్యం, మంచినీరు, మరుగుదొడ్లు, రహదారుల మరమ్మతులు, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారికి గ్రావెల్ వేయాలని తెలిపారు. ఇన్సినిరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. 5 సెక్టార్లు,18 జోన్లు గా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గోదావరిలో వైద్యుద్దీ కరణ చేయాలని తెలిపారు. గోదావరిలో వ్యర్ధాలు తొలగించి పరిశుభ్రం చేయాలని తెలిపారు. నోడల్ అధికారులు నియామకం ద్వారా పనులు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. 12 మే వరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విఐపి ఘాట్ వద్ద విఐపిలకు షవర్స్, బట్టలు. మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హారతి కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు వీక్షించేందుకు వీలుగా పట్టణంలోని ప్రదాన కూడళ్ళలో ఎల్ ఈ డి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ మంగళవారం సచివాలయంలో సమావేశం నిర్వహించి మంత్రులు దిశానిర్దేశం చేసారని, పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. వాళ్ళు చేయలేదు వీళ్ళు చేయలేదని చెప్పకుండా రేయింబవళ్లు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి పుష్కరాలను విజయవంతం చేయాలని సూచించారు. ఏర్పాట్లు చేయడం మనందరి భాధ్యతని ఏ ఒక్కరిదో భాధ్యత కాదని టీము వర్కు గా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఆర్జేసి రామ కృష్ణారావు, ఇరిగేషన్, పీఆర్, ఆర్ డబ్ల్యూఎస్, దేవాదాయ, విద్యుత్తు, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డీఓ, సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు



**అక్షర వేదం/మంథని: మే 7:** మంథని పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.నెల రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఆర్యవైశ్యుల కాకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత నెల రోజులగా నిర్వహిస్తున్న వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించడం విశేషం.ఇందులో భాగంగా బుధవారం రోజున వాసవి మాత జయంతి సందర్భంగా దేవాలయంలో ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు మంగళ స్నానం, అమ్మవారి అలంకరణ, అభిషేకాలు,లలితా పారాయణం, వాసవి మాత జీవిత చరిత్ర విశిష్టత భజనతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మంగళహారతి తీర్థప్రసాద వితరణ అనంతరం భోజన కార్యక్రమాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం మంథని పురవీధుల గుండా వాసవి మాత ఉత్సవ విగ్రహాలతో శోభ యాత్ర లో మహిళా భక్తుల కోలాటాలు వివిధ సంగీత కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలమాస ప్రభాకర్ తో పాటు నిర్వాహకులు,దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్,పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు..

# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కుపాదం

**● అవినీతి, అక్రమార్కులు ఎంతటివారైనా ధైర్యంగా సమాచారం ఇవ్వండి ● మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీకి అందించండి, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం ● ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం ● సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం, సిఎండి పిలుపు**





అక్షరవేదం/గోదావరిఖని: మే07: శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియలో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది. అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం, సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం హెచ్చరించారు. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులు, ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల తో కలిసి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు, ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది. అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా, ఏ హెూదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది. గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@scclmines.comకు సమాచారం ఇవ్వాలని సూచించింది.

# న్యాయమూర్తులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి....

**● న్యాయమూర్తులుగాఎన్నికైన వారికి వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్‌లో సన్మానం...**




అక్షరవేదం/హనుమకొండ మే 07:నానాటికి పెరుగుతున్న నేరాలు, మోసాల సమాజంలో న్యాయమూర్తులు సామాజిక దృక్పథంతో ఉండాలని, త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్, పులి సత్యనారాయణ లు అన్నారు. ఇటీవల వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి న్యాయమూర్తులుగా ఎన్నికైన గంగిశెట్టి ప్రసీద, ధారా సాయి మేఘన, అంబటి ప్రణీత లకు వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో వారికి అభినందలు తెలిపి, శాలువాలతో సత్కరించి మెమంటోలు ఇచ్చి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ.. న్యాయవాద వృత్తిపై మక్కువతో ఎంతో కష్టపడి చిన్న వయసులోనే జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎన్నికవడం గొప్ప విషయమని, దేశంలోనే వరంగల్ బార్ న్యాయవాదులకు ఘనమైన చరిత్ర ఉందని, ఇక్కడ పని చేసిన ఎందరో న్యాయవాదులు, న్యాయమూర్తులు ఉన్నత శిఖరాలకు ఎదిగారని అలాంటి చరిత్రను నూతనంగా ఎదిగిన న్యాయవాదులు నిలబెట్టాలని, బాధితులకు అండగా త్వరితగతిన న్యాయమూర్తుల తీర్పులు ఉండాలని సూచించారు. ఎందరో త్యాగాల ఏర్పడడం వల్లనే తెలంగాణలో న్యాయమూర్తులుగా ఎన్నికయ్యే అవకాశాలు వస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రాంతం నుండి ఎక్కువగా న్యాయమూర్తులుగా ఎన్నికవడం కోసం నూతనంగా ఎన్నికైన న్యాయవామూర్తులు వారి వంతు సహకారం అందివ్వాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన న్యాయమూర్తులు మాట్లాడుతూ బార్, బెంచి సంబంధాలను స్నేహపూర్వకంగా నిర్వహించి సీనియర్ న్యాయవాదులు సూచనలను పాటించి, వరంగల్ ఖ్యాతిని నిలబెట్టి బాధితులకు అండగా తీర్పులు వచ్చేవిధంగా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు డి రమాకాంత్, కొత్త రవి, బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ శశిరేఖ, సీనియర్ న్యాయవాదులు అంబరీష్ రావు, కె నరసింహరావు, చిల్ల రాజేంద్ర ప్రసాద్, ఐత ప్రసాద్, వొద్దిరాజు గణేష్, గుడిమల్ల రవి కుమార్, ఆశీర్వాదం, లడె రమేష్, సిరిమల్ల అరుణ, మంగినపల్లి సదాశివుడు, సాంబశివరావు, వొద్దిరాజు వెంకటేశ్వరరావు, నాగేంద్ర చారి, రామగోని నరసింగరావు, ఇజ్జగిరి సురేష్, పూస శ్రీనివాస్, కె వి కె గుప్త, గునిగంటి శ్రీనివాస్, అల్లం నాగరాజు, మైదం జైపాల్, ముసిపట్ల శ్రీధర్, వెంకటేష్, స్వాతి, తోట అరుణ, వేద కుమారి, సునీల్, చింతా నిఖిల్, శివకుమార్ యాదవ్, సాయిని నరేందర్, రాచకొండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ బిసి మేలు కోలుపు రథ యాత్ర..

**● "మేమెంతో మాకంత వాటా" సాధించేవరకు పోరాటం కొనసాగిస్తాం ● బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి**



అక్షర వేదం/ఉట్నూర్ : మే 07: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో బీసీ మేలు కోలుపు రథ యాత్ర ఈ రోజు ఉట్నూర్ పట్టణానికి చేరుకున్నది, జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినాదంతో బీసీ మేల్కొపు రథ యాత్ర ఉట్నూర్ పట్టణ కేంద్రానికి చేరుకున్నది, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్రృమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. ఈ యాత్రకు స్థానిక వివిధ కుల సంఘాల నాయకులు శ్రీపతి లింగాగౌడ్, కొండారి రమేష్, బింగి వెంకటేష్, కాలేరి రవిచందర్, ఓలేపు భుజంగరావు, పందిరి భీమన్న, చింతల భీమన్న, రమణ, కొత్త సత్యనారాయణ, లక్ష్మణ్, సిరివెరి లింగన్న, దావులే అంగతు, రమేష్ తదితరులు స్వాగతం పలుకగా ప్రణయ్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా సిపతి లింగాగౌడ్, కొండరి రమేష్ మాట్లాడుతూ... బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే, బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు మాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

అక్షరవేదం/గంగాధర. మే 7: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులు అందరు కలిసి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. వాసవి మాత ఊరేగింపు తో పాటు భజన కార్యక్రమం చేస్తూ కోలాటాలు ఆడుకుంటూ అంగరంగ వైభవంగా జరిపినారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడుగా పూదరి తిరుపతి పటేల్ ఎన్నిక



అక్షరవేదం/రామడుగు, మే 0 7: రామడుగులోని షానగర్ గ్రామంలో ని లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ లోఎన్నికలు జరిగాయిరామడుగుమండల అధ్యక్షులుగా పూదరి తిరుపతి పటేల్ ప్రధాన కార్యదర్శి సైన్లనర్సింగం పటేల్ఉపాధ్యక్షులుగా జంగిలి రాజమౌళి పటేల్ ఉప్పు రామ్ కిషన్ పటేల్ ఆర్గనైజింగ్ సెక్రటరీతోటకృష్ణపటేల్ కోశాధికారి ఎనుమట్ల పవన్ సంయుక్త కార్యదర్శి ఉప్పు జలపతికార్యవర్గ సభ్యులు ఉప్పు మధు, మనీష్ కనకం ఉకు లక్ష్మణ్ మార్కొండ నర్సింగా పటేల్..

## పూర్తిస్థాయిలో సైనికులకు బాసటగా నిలుద్దాం: ఎమ్మెల్యే గంగుల కమలాకర్



అక్షరవేదం/కరీంనగర్ టౌన్, మే 07: ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో టెర్రరిజం అంతం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ద్వారా జరిగిన సైనిక చర్యకు పూర్తిస్థాయిలో సైనికులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సైనిక లక్ష్య సాధనలో వారికి మనో ధైర్యం కల్పించి విజయం చేకూరాలని కోరారు. గురు వారం తన జన్మదినం సందర్భంగా ఎలాంటి వేడుకలు నిర్వహి ంచవద్దని, బ్లడ్ డొనేషన్ చేయాలని కార్యకర్తలను కోరారు.

## అక్రమ ఇసుక పట్టివేత

అక్షరవేదం/గంగాధర, మే 6: కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధరలోని ఆచంపల్లి కృష్ణానగర్ గ్రామ శివారు లో సుమారు 12 ట్రాక్టర్ల ఇసుక డంపు గుర్తించి గంగాధర ఎస్ హెచ్ ఓ స్వాతి MRO గారికి అప్పగించడం జరిగినది.





# బాలీవుడ్ అమిర్‌తో అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్ లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్




'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైంది సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్ఘీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.

# వినోదాత్మక చిత్రం సింగిల్

## - నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ




'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.

# రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

## - చిత్రం తీస్తామని వెల్లడించి మహా సిఎం

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠి రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకుల కు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభ మైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.



# తెలుగు వెబ్ సీరిస్‌లోకి కోవై సరళ

లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్ లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరిస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.



# న్యూ బిగినింగ్స్ అంటూ అతడి ఫొటో షేర్ చేసిన సమంత.. అందరి మదిలో కొత్త ఆలోచనలు

టాలీవుడ్ స్టార్ హీరో సమంత కొన్ని సంవత్సరాల క్రితం నాగ చైతన్య నుండి విడిపోయిన సంగతి తెలిసిందే. ఎంతో అన్యోన్యంగా ఉన్న ఈ జంట ఎవరు ఊహించని విధంగా విడిపోయారు. విడాకుల తర్వాత నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్నా సమంత మాత్రం సింగిల్‌గా ఉంటుంది. ఆ మధ్య మయోసైటిస్ బారిన పడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాలు చేస్తుంది. సమంత నిర్మాతగా కూడా యాక్టివ్ అవుతోంది. సమంత తన సొంత బ్యానర్ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో శుభం చిత్రం నిర్మించగా, ఈ చిత్రం మే 9న రిలీజ్ కి రెడీ అవుతోంది.గత కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. రీసెంట్‌గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోను సమంత పాల్గొంది. అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాలో కొన్ని ఆసక్తికర ఫొటోలు పంచుకుంది. దానికి కామెంట్‌గా చాలా పెద్దదారే దాటి కానీ ఈసారి బలంగా తయారయ్యాను.. ఇక కొత్త ప్రయాణం మొదలైంది.. అంటూ చివరిగా శుభం సినిమా రిలీజ్ డేట్ పెట్టి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ షేర్ చేసింది . అయితే సమంత షేర్ చేసిన ఒక ఫొటోలో ఆమె దర్శకుడు రాజ్ తో కనిపించింది.. గత కొద్దిరోజులుగా వీరిద్దరూ త్వరలో పెళ్లి చేసుకుంటారు అన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో సమంత అతనితో ఉన్న ఫొటోలు షేర్ చేయడం అందరిలో అనేక అనుమానాలు కలిగిస్తుంది.కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు తెగ ప్రచారం నడుస్తుంది. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు. రాజ్ నిడిమోరు ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ దర్శకుల్లో రాజ్ ఒకరు. ఫ్యామిలీ మ్యాన్ 2లో సమంత విలన్ గా నటించింది. అదే విధంగా రాజ్ తెరకెక్కించిన హనీ బనీ వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఆ సమయంలో వీరి మధ్య పరిచయం మొదలై అది ప్రేమగా మారిందని అంటున్నారు.